
# కాకారాయుళ్ల కథ

శీలా శివరామ్

ఈ మధ్య ఒకానొక మిట్టమధ్యాహ్నం వేళ మా పిన్నిగా రబ్బాయి ఎండన పడి ఉస్సురంటూ వచ్చి, "ఎందుకొచ్చిన డిగ్రీలే, శీలా! ఆ కాలేజీల్లో 'కాకా' పట్టటం నేర్పినా 'బాగుండిపోను" అంటూ వాపోయాడు. ఫ్రిజ్‌లోని చల్లటి నీళ్లిచ్చి, ఫాను వేసి వాడు కాస్త సేద తీరిన తరవాత ఆరా తీయగా తెలిసిన సంగతి — వాడికి రావలసిన ప్రమోషను వాడి జూనియర్ కిచ్చినట్టు, ఆ జూనియరనబడేవాడు ఆఫీసరుగారి 'భజనసమాజం లోని వా'డని.

ఇంచుమించుగా ఇదే రకమయిన వార్తల్ని వివిధ రంగాల్లోని వివిధ వ్యక్తుల నుండి వింటూ ఉంటాం. అలనాడు ఆదిశంకరుడే ఉత్తి బోలుశంకరుడై, పది సార్లు భజన చేసిన వాళ్లందరికి వరసగా వరాలిచ్చేయగా, మానవమాత్రులు అటువంటి భజనలకి తట్టుకు కర్తవ్యనిష్ఠులై నిలబడటం మాటలా? ఎక్కడో అలాంటి వారు ఉండకపోరు కాని, వారి సంఖ్య చాలా స్వల్పం. మనిషి ముందడుగు వెయ్యటానికి ప్రశంస, ఉత్సాహం ముఖ్య మైనవట్లే, కొందరు స్వకార్య నిర్వహణకై పైవారిని, అవసరమయినవారిని నుతించి, స్తుతించి, సుముఖులుగా చేసుకుని కార్య లబ్ధి పొందుతారు. ఈ స్తుతింపులే కొంచెం హెచ్చు మోతాదులో ఉండి



కాకా లేక తైరు కొట్టటం, లేక ఐసు చెయ్యటం అంటూ రకరకాలుగా పిలవ బడతాయి.

ఒక్కొక్కప్పుడు ఈ కాకారాయుళ్ల మాటలు, చేతలు ఎదురుతిరిగి హాస్యభరితంగా, జాలిగా తయారవుతూంటాయి. ఈ కాకా అనేది నిజంగా ఒక కళ. నేటి జీవన పరిస్థితుల్లో ప్రతి వారూ—ఆడా మగా, పిల్లా పెద్దా భేదం లేకుండా అంతో ఇంతో నేర్చుకుని ఉండటం ఎంతయినా అవసరమేమో అనిపిస్తుంది.

కరివేపాకు దగ్గరినుంచి క్లబ్బు సెక్రటరీ పదవి వరకు, అబ్బాయి స్కూలు సీటునించి ఉద్యోగం ప్రమోషను వరకు ఈ కాకారాయుళ్ళు తమ పని అతి సులువుగా చేసుకుపోతూండటం చూస్తూ ఉంటాం. ఎదురు తిరిగిన కొన్ని వినోద భరితమయిన కేసులు పరిశీలిద్దాం.

అతి వినయం:— ఒకానొక ఆఫీసు గుమాస్తా తన పై అధికారి ఎవర్ని చూసినా వినయవిధేయతలు ఒలకబోసే పద్ధతి ఆఫీసువాళ్లంతా కథలు కథలుగా చెప్పుకు ఆనందించేవారు. కుర్చీ రెండు గజాలు వెనక్కి దూకటం, కాలి చెప్పు కుర్చీ క్రింద పడటం, చేతిలో ఫైలు నమస్కారబాణంతోపాటు పది గజాల దూరం ఎగిరి పడటం, లేచిన అదురుకి కళ్లజోడు ముక్కు కిందికి జారి, చేతిలోని పెన్ను పక్కవాళ్లమీద ఇంకు చిలకరించటం వగైరా, వగైరా! అయ్యో, అతి వినయం!

భావకవిత్వం:— ఒకానొక గోపికా లోలుని లంకగల ఆఫీసు అధికారి బదిలీ సందర్భంలో, ఆఫీసు స్టాఫు ఇచ్చిన పార్టీలో కవిత్వ పోకడలు గల ఒకానొక గుమాస్తా పుంగవుడు ప్రసంగించినది:

"అయ్యా! భ్రమరం ఒక్క పువ్వుతోనే సరిపెట్టుకోదు గదా! అది ఎన్ని బాగాల్లో ఎన్ని పుష్పాల్ని పునీతం చెయ్యాలో! రకరకాల, రంగు రంగుల పుష్పాలన్నీ దాని రాజ్యంలోనే గదా! ఆ మాదిరిగానే మన ఆఫీసుని చక్కదిద్దిన ఆఫీసరుగారు మరెన్ని ఆఫీసుల్ని తీర్చి దిద్దాలో. . ."

ఇందులో మొదటి సగం మాత్రమే విన్న ఆఫీసరుగారి సతీమణి సభ మధ్య నుంచి లేచిపోవటం, ఆఫీసరుగారి మొహం ఎర్రబడటం, ఉపన్యాసకుని పక్కవాడు లాగి కూర్చోపెట్టటం వగైరా. . .

అమ్మాయిగారి డాన్సు:— వరద బాధితుల సహాయార్థం లేడీస్ క్లబ్బువారు ప్రదర్శించే నాటికల టిక్కెట్లని ఒకానొక ఆఫీసరుగారు తమ ఆఫీసు పరివారానికందరికీ అంటగట్టగా ప్రదర్శన ఆసాంతం తిలకించిన ఒకానొక కాకా రంగనాథం పది మంది మధ్య ఆఫీసరుగారిని దొరకబుచ్చుకుని— "ఆహా, ఆహా! నిజంగా నటనంటే అమ్మాయిగారిదేనండి! ఇరవై ఏళ్ల తరవాత భారత స్త్రీ ఎలా ఉంటుందో ఆవిడ నటించిన తీరు అద్భుతం! అపూర్వం! మీ అమ్మాయిగారు ఇంత మంచి నటకురాలని మా కెవరికీ తెలియదున్నండి" అంటూ ఆఫీసరుగారి వైపు వారి కృపాకటాక్ష వీక్షణాలకై వేచిఉండగా, ఆఫీసరుగారు కళ్లద్దాలు చిల్లు పడేట్లుగా మిర్రి మిర్రి చూడటం, పక్కవాళ్లు రుమాలు చాటున నవ్వటం, చూసి కంగారుపడి, తన తప్పేదం తెలియక తెల్లమొహం వేయటం, "ఆవిడ కుమార్తె గాదయ్యా! ఆయన ద్వితీయ కళత్రం!" అంటూ పక్కవాడు గొణగటం. . .

ఆఫీసరుగారి లిఫ్టు:—ఆఫీసరుగారితో భుజాలు రాసుకుంటూ నలుగురిలో ఘనంగా కనబడాలనే ఒకానొక మహాకాయుని — "మనిద్దరం ఎక్కితే, మోటారుసైకిలు అప్పుమీద లాగాలే నయ్యా! లేకపోతే నీకు రోజూ లిఫ్టు ఇద్దును. దొరే గా" అని ఉబ్బెయ్యగా మర్నాటినించి ఆఫీసరుగారి లిఫ్టుకోసం నోరూ వాయీ కట్టుకొని డయటింగు ప్రారంభించి, రోజూ మైళ్లకొద్దీ దూరం పరుగెత్తి పూచిక పుల్లలాగా తయారయి, ఆఫీసరుగారి లిఫ్టు కోసం వేచి ఉండగా—"ఇదేమిటయ్యా, పూచిక పుల్ల లాగా తయారయ్యావు! లిఫ్టు ఇద్దును గానీ మోటారుసైకిలు వేగానికి ఎగిరి పోతావేమోనని భయంగా ఉంది. కాస్త చిక్కబడు" అనటం.

ప్రమోషనా? బదిలీయా? :— ప్రమోషనుకై ఎదురుచూసే ఒకానొక 'కాకా'జీని అల్ ఆఫ్ ఎ సడన్‌గా మారుమూలకి బదిలీ చెయ్యబడిన ఉదంతం విని ఆఫీసు జీవులంతా నోళ్లు తెరిచి, కళ్లు పెద్దవి చేసి ఆశ్చర్యపోయారట. ఆరా తీయగా తెలిసిన అసలు విషయమేమన, ఆఫీసరుగారి సతీమణి తన ఒంట్లో వ్యాధి లేకపోయినా ఉన్నట్లుగా భావించుకుని, సదరు లక్షణాలని నలుగురికీ వివరించి సానుభూతి పొందితేనేగాని నిద్ర పట్టని మనిషి. మన కాకారాయుడు ఆవిడగారి వ్యాధి చరిత్ర నాగా లేకుండా ప్రతి రోజూ విన్నదే వింటూ ఆవిడకి రోజుకొక సలహా, వారానికొక రకమయిన మందు, నెలకొక డాక్టర్ని రికమెండు చేస్తూ, ఆవిడ ఆప్తవర్గంలో ముఖ్యుడై, ఆవిడకి పి. పి. అయిపోయి వాళ్లింట్లో ఎప్పుడు కుక్కకంటెకూడా ఫ్రీగా తిరిగేస్తూ, త్వరలోనే ప్రమోషను కొట్టేస్తాడని నికిడిలో ఉండగా ఇది జరిగింది. ఆఫీసరుగారి సతీమణి కాకాజీని సలహా ప్రకారం సామ, దాన, భేదాలతో ఆఫీసరుగారిని వెంట పెట్టుకుని ఈ వేళ హోమ్యోపతి, రేపు భిషక్ గంధర్వ ఆనంగాచార్లు, ఎల్లుండి ఫారిన్ రిటర్న్‌డ్ ఎల్. ఎస్. ఆర్. రావుని, ఆ మరుసటి రోజు వేంపల్లె ఆంజనేయస్వామి పూనకం, ఆ తరవాత రోజు కొండరాజాల ప్రశ్న— ఇలా వేధించుకు తినగా ఆఫీసరుగారు దూరాలోచనపరుడై, ఇందుకు ముఖ్య కారకుడైన కాకాజీని మారుమూలకి విసిరేశారని (బదిలీమీద) తెలిసిన వికరమయిన వార్త.

అప్పల్రాజా, ఏపిల్సు :— కొత్తగా వచ్చిన ఆఫీసరుగారి సందర్శనానికై పతీసమేతంగా బయలుదేరిన అప్పల్రాజా— "ఏమిటోనండీ? ఇది ఊరో, అడవో తెలియటం లేదు! నాకు రోజూ రెండు కులూ ఏపిల్సు తింటేగాని నిద్ర పట్టదు. అలాంటివేవీ దొరకవల్లే ఉండే ఈ ఊళ్లో" అంటూ ఆఫీసరుగారి ధర్మపత్ని వాపోవగా, "అయ్యో! అలాగా? చెప్ప లేదేమిటండీ" అంటూ అప్పల్రాజా ఆఫీసులో రెండు రోజులు లీవు, అబద్ధాల రామయ్య దగ్గిర ఇరవై రూపాయలు అప్పు పుచ్చుకుని బండెక్కి బస్సు చేరి, బస్సెక్కి రైలు చేరి, రైలునుంచి పట్టణం చేరి, దొరకని ఏపిల్సు బ్లాకులో కొని రైలెక్కి, బస్సెక్కి, బండెక్కి ఊరు చేరి మిసెస్ ఆఫీసరుగారికి సమర్పించగా, "ఏమిటోనండీ! ఈమధ్య ఏపిల్స్ చూస్తే మొహం మొత్తి పోతూంది. హైదరాబాద్ ద్రాక్ష దొరికితే ఎంత బాగుండును! పోన్లెండి. పాపం, మీరు అభిమానంగా తెచ్చారు. అవలా ఉంచండి" అనగా, "క్షణక్షణముల్ అతివల చిత్తముల్" అని వాపోవకండి. బెటర్ లక్ నెక్స్ టైమ్!

బాబ్జీ, అమ్మణి, ఆఫీసరు గారు:— చాకలి బట్టలతోపాటు జంధ్యాన్నికూడా ఇస్త్రీకి వేసే పెట్టెలో పడేసిన ఒకానొక బాబ్జీ ఆఫీసరుగారికి దైవభక్తి మెండని తెలుసుకుని, మరుసటి రోజు రెండు గంటలు వెతికి జంధ్యాన్ని సంపాదించి, ధరించి (ఆఫీసరుగారికి కనబడేట్టుగా), శ్రీవార్ని దర్శించి, "ఊఁ అయితే రోజూ గాయత్రీ జపం చేస్తావన్న మాట! ఈ కాలంలో తప్పబుట్టావయ్యా నా లాగా" అన్న కితాబు తగుల్చుకుని, "ఏమిటో, సార్, మీ దగ్గర పూజావిధానం అవీ అన్నీ వివరంగా నేర్చుకోవాలి, సార్. మొదట్నించీ మా కుటుంబమంతా దైవభక్తిపరులే, సార్" అంటూ మొదలెట్టి, అక్కణ్ణించి వరసగా ఆదివారం సూర్య భగవానుడు, సోమవారం శివుడు, మంగళవారం బాలాత్రిపురసుందరి, గురువారం గుర్నాథుడు, శుక్రవారం వరలక్ష్మి, శనివారం ఏడుకొండలవాడు అంటూ పగలు పూజలు, రాత్రులు ఉపవాసాలు (!) ఉంటూ, నెల సెలవు పెట్టి దక్షిణాది యాత్రలన్నీ చేసి, ఆఫీసరుగారికి ఆయా దైవాల ఫోటోలు, ప్రసాదాలు సమర్పించి ఆఫీసరుగారికి అత్యంత ప్రేమపాత్రుడయిన బాబ్జీకి విడదీయరాని చిక్కు సమస్య ఎదురైందిట. బాబ్జీకి మేనమామ కూతురై, కాబోయే అర్ధాంగి, ప్రస్తుత ప్రియురాలు అయిన అమ్మణ్ణి అతడిని పెళ్లాడను పొమ్మనేసిందిట! కారణం ఏమన, "ఆ విభూతి పెట్టుకోవట మేమిటి—భూత మాంత్రికుడు లాగా" అంది. ఆదివారం టాకీలో మూన్ లైట్ డిన్నరుకి రమ్మంటే, ఆదివారం సూర్యుడికి ఉపవాసం అంటాడు. కార్తీక పౌర్ణమినాడు బీచికి వెడదాం అంటే, 'అయ్యో, ఈవేళ మా ఆఫీసరుగారి ఇంట్లో కార్తీకదీపాలు, పూజలు ఉన్నాయి' అంటాడు. శనివారం పిక్చరుకి వెడదామంటే, ఆఫీసరుగారింట్లో ఆంజనేయస్వామి భజనంటాడు. ఆ ఆఫీసరుగార్నే, లేకపోతే మరో సామిదేవమ్మనో, వెంకమ్మనో కట్టుకోమను. నేను మాత్రం చేసుకోను పో. పొమ్మంది.

చిక్కులో పడ్డ బాబ్జీ ఆఫీసరుగార్ని వదులుకోవాలో, అమ్మణ్ణిని వదులుకోవాలో తెలియక తల, గడ్డం పెంచి అహోరాత్రాలు ఆలోచిస్తున్నాట్ట— పాపం, పసివాడు!

వెంకాయమ్మోపాఖ్యానం:— ఒకానొక సోమయాజులు తన పై అధికారిపై తన ప్రభావం ఏ విధంగానూ పని చెయ్యక, కొరకరాని కొయ్యగా తయారయిన ఆఫీసరుగారితో సతమతమౌతుండగా ప్రత్యక్ష దైవంలాగా ఆఫీసరుగారి అత్తగారైన వెంకాయమ్మగారు ప్రత్యక్షమయ్యారు. ఇటువంటి సరికితే మంచిదనుకుని సోమయాజులు రోజూ సాయంత్రాలు వెంకాయమ్మగారితో గంటల తరబడి పురాణేతిహాసాలు, భక్తి, ముక్తి, మోక్షం గురించి చర్చించి, అలిసిపోయి, ఆఖరికి తమ వెళ్లబోయే తీర్థయాత్రలకి (ఆవిడ కోసం ఏర్పాటు చేసినదే అనుకోండి) వెంకాయమ్మగారిని కూడా ఆయత్తపరిచి, ఆఫీసరుగారి పెర్మిషనుకై అప్లికేషను పెట్టుకున్నాడు. సర్వాంతర్యామి లాంటి ఆఫీసరుగారు తమ ఏవిధమయిన అప్లికేషనులోనూ పడటం ఇష్టం లేక వెంకాయమ్మగారి ప్రయాణాన్ని విఘ్నం చెయ్యటానికి తన విధాల ప్రయత్నించారు.

వెంకాయమ్మగారి శరీరంలో పీఠం వేసుకూర్చున్న పది రకాల జబ్బుల్ని ఏకరువు పెట్టారు. అవి ఏ సమయంలో నయినా ప్రకోపించ వచ్చునన్నారు. అసలే ఏ కారు చిన్నది. మా అత్తగారికే వెనక సీటంతా సరిపోతుంది. ఇంక మన్ను

**ఉద్యోగంలో ఓ మెట్టు ఎక్కటానికో, డబుల్ ఇంక్రిమెంటు సాధించటానికో పనికి వచ్చే చిట్కాలలో 'కాకా' అన్నింటికన్నా బాగా పని చేస్తూన్న తారక మంత్రం. తెలివితేటలు, డిగ్రీలు తక్కువయినా పై అధికారిని 'కాకా'తో బాకా పడితే రాత్రి వేరితో పడి పట్టే. అయితే ఇది అందరి ఒంటికీ సరిపడుతుందా?**

సరదాగా ఫామిలీతో వెళ్లేదేమిటి నీ మొహం—అంటూ పుల్ల లెట్టబోయారు. ఆవిడ మడీ దడీ అంటుంది. నువ్వు [illegible] దిగకుండా వ్రతంలో వంట మొదలు పెట్టాలి—అంటూ భయపెట్ట చూశారు. ఊహుఁ! ఫ్రెండ్ రామనాథం [illegible] ఉంటారు (వాళ్ల అమ్మ యాత్రలు చేయించమని అడిగి అడిగి విసిగిపోయిన సంగతి రామనాథానికి మాత్రమే తెలుసు) అవటూ అన్నాడు. పాపం, అతను అంత ఆప్యాయంగా అడుగుతుంటే పంపకూడదా ఏమిటి? మా అమ్మకూడా సరదా పడు తోంది—అంటూ ఆఫీసరుగారి సతీమణి రికమెండ్ చేసి, మాతృశ్రీ వెంకాయమ్మ గారిని ప్రయాణానికి సంసిద్ధపరిచారు.

పోలోమంటూ ఒక శుభముహూర్తాన వెంకాయమ్మ సమేతంగా సోమయాజులు ఫామిలీ యాత్రలకి బయలుదేరింది. నిర్విఘ్నంగా పుణ్యస్థల దర్శనం అయ్యాక మరి కాస్త పుణ్యం మూట కట్టుకుందా మని వెంకాయమ్మగారు రోజుకి నాలుగు సార్లు నదిలో మునిగి, ఒకశుభముహూర్తాన మంచమెక్కి పడక పెట్టేశారు. ఎగశ్వాస పుట్టిన వెంకాయమ్మని చూసిన సోమ యాజులు గాభరా పుట్టి వెంకాయమ్మగారి పరలోకయాత్ర సమయం ఆసన్నమయిం దని భయపడి, 'వెంకాయమ్మ సీరియస్. స్టార్ట్ ఇమిడియట్లీ' అంటూ ఆఫీసరు గారికి టెలిగ్రాముకొట్టగా- ఆఫీసరుగారు సతీసమేతంగా యాత్రాస్థలం చేరుకుని, నేను చెపితే విన్నావా— అన్నట్టు రామనాథం వంక గుర్రుగా చూసి, లేనిపోని తద్దినం అని విసుక్కుంటూ వెంకాయమ్మగారికి ఉత్తరక్రియలన్నీ జరిపించి స్వస్థలం చేరారు. ఇప్పటికి కూడా ఆఫీసరుగారి సతీమణి సోమయాజుల్ని చూసి మొహం తిప్పుకుంటారని వినికిడి. అయ్యో! అదీ కథ. వ్రతం చెడ్డా ఫలం దక్కదు కొంతమంది పూర్ సోమయాజుల్లకి.

కమలమ్మ, కరివేపాకు:— ఒకానొక మోటా మందరమ్మగారింట్లో అతి మోటా అయిన కరివేప చెట్టుంది. ఇటు వైపు అంబుజాక్షి సాంబారుకి, అటు వైపు కమలమ్మ పప్పుచారుకి కరివేపా కవ సరం. ఇద్దరూ చెరో వైపువించి మంద రమ్మకి బట్టరింగ్ మొదలు పెట్టారు.

"పిన్నిగారూ! నిజంగా మీకు చెట్లంటే మహా శ్రద్ధలెండి. ఓపిగ్గా గొప్పులు తవ్వి, నీళ్లోసి పెంచుతారు. అందుకే మీ కరివేప చెట్టు గున్నమామిడి లాగా పెరిగింది. ఎంత కోసినా తరుగే తరగదు. మా పప్పుచారులోకి రెండు కరివేపరెబ్బలు దూసిద్దురూ" అంటూ కమలమ్మా-


"సుందరం మామీ. నేటికి మీరు వాంగివ పొడవెదా! రొంబి నల్లాఇరికి (నిన్న మీరు కొన్న చీర చాలా బావుంది). నాన్‌దా ఎప్పుడూ ఈ మూటలవాండ్ల వద్ద మోసం తింటేని. ఈ తూరి మీరు చూసిన అపరం (తరవాతనే) దా నేను వెలచేస్తుమ. మీ ఇంట్ల రేడియో మాదిరిదిదా వెల చెయ్యుమని మామాకి చెప్తుంటే.

అయ్యో, ఇన్నికి కరివేపం ఆర్డ్గ వర్లె. సాంబారుకి కరివేపేందా లేదు" అంటూ అంబుజాక్షి గానం చెయ్యగా మోటా మందరమ్మగారు ఎవరికి కరివేపాకు ఇవ్వారో ఒక్క నిమిషంలో చెప్పగలరా? అయితే, వినండి.

"అయ్యో, మామీ కరివేపాకేం భాగ్యం! నేను కోసిస్తాలే. బేరం చెయ్య టంలో చాలా గట్టిదానవే— అంటూ మా మామ్మ్మ ఎప్పుడూ తెగ మెచ్చుకునేది.

48

# మార్గదర్శులు




## ఆస్ట్రేలియా ప్రథమ దర్శనం

మొదటిసారి ఆస్ట్రేలియాను కనుగొన్న యూరోపియన్ విలియమ్ జాన్స్. అతనో డచ్చి నావికుడు. 1605 లో అతను నెదర్లాండ్సులో డుఫ్‌కెన్ అనే చిన్న పడవలో బయలుదేరి న్యూగినీ చేరుకున్నాడు.

న్యూగినీకి దక్షిణంగా వెళ్లి కార్పెంటేరియా అఖాతంలో దూరి కేప్ యార్క్ ద్వీపకల్పం 1606 లో చేరాడు. అది ఎడారిగా కనబడింది. కాని కొందరు లోనికి వెళ్లగా క్రూరులైన ఆటవికులు చంపివేశారు.

అయినా ఆగక జాన్స్ దక్షిణంగా 200 మైళ్ళు పోయి ఆహారాదులు లేక ఆగాడు. కాని అతనుగాని, అతని సహచరుడుగాని అదొక కొత్త భూఖండం— ఆస్ట్రేలియా అని గ్రహించలేదు వెంటనే.

ఏమిటో మా రేడియో ఇరవై ఏళ్ల క్రితం కొన్నా ఈ వేళ కొన్నట్టుగా పాడుతుంది'' అంటూ అంబుజాక్షికి కరివేప రెబ్బలు దూసిచ్చిన మోటా సుందరమ్మగారు—

''అయ్యో, కమలమ్మా! చెట్టంతా పురుగుపట్టిందమ్మా. ఎవరి కళ్ళు పడ్డాయో ఏమిటోనమ్మ? ప్రతి వాళ్ళూ గున్నమామిడి చెట్టల్లే ఉంది అనటూ అనటమే'' అంటూ మరునటి రోజే కమలమ్మకి, కరివేపాకుకి మధ్య తాటాకు దడి కట్టటం చేసిందంటే మీరు నమ్మాలి.

కాకారాయుళ్ళు, కొన్ని సలహాలు:— ఆడవాళ్ళ ఫ్లీజ్ చెయ్యటానికి దగ్గరి దోవ వారి పిల్లకాయల ద్వారా అనేది అతి సులువయిన సూత్రమయినా ఇది కొన్ని వేళల బెడిసికొట్టగలదు. సపోజ్ ముద్దబంతిలాంటి మీ బుజ్జి, ఎలకపిల్ల లాంటి ఆఫీసరుగారి బుజ్జి ఆడుతున్నా రనుకోండి. మెరమెచ్చులకైనా సరే, మీరు 'ఆహా, మీ బుజ్జి ముద్దుగా, బొద్దుగా, ముచ్చటగా ఉందండి' అనవద్దు. ఆఫీసరుగారి సతీమణి మీ మాటల్ని వ్యంగ్య సంభాషణ క్రింద తీసుకునే అవకాశం ఉంది.

ఆఫీసరుగారి పిల్లల్నికూడా సర్టెన్ ఏజ్ వరకు వాళ్ళనే ప్రెయిజ్ చెయ్యటం మంచిది. ఎందుకంటే సపోజ్ మీరు యువకులై ఉండి ఆఫీసరు గారికి కళ్యాణ వయస్సు పిల్ల ఉన్నదనుకోండి. 'మీ సుకుమారి ఆ చీరలో చాలా బాగుం'దనో, 'ఆ డ్రెస్‌లో సయారాబానూలాగా, ఈ హెయిర్‌స్టైల్లో సాధనాలాగా, ఆ నైట్‌డ్రెస్‌లో మాతన్‌లాగా' ఉందనో అమ్మణ్ణిగారి అమ్మగారి దగ్గర మాత్రం అనమాకండి. ఒకవేళ అన్నారో, మీరు వివాహితులైతే 'ఏమిటీ! పిడికి చెపల త్వమా ఏమిటీ?' అంటూ కళ్ళ చిట్లింం చెయ్యగలరు. కొండొకచో ఆఫీసరుగారి వరకు పాకి మీరు శంకరగిరి మన్యాలు పట్టినా ఆశ్చర్య పోనక్కర్లేదు. ఒకవేళ మీరు అవివాహితులైతే అమ్మగారు తులా దృష్టితో చూసి 'ఉత్తి ఆడంగి రేకుల వాడు. ఆడ సినిమా బొమ్మలు తప్ప ఇంకేమీ తెలియవేమో' అంటూ ఈసడించి పారెయ్యొచ్చు. సో ది బెస్ట్ వే ఈజ్ అమ్మణ్ణిగారి మూడ్‌ని చూసి మీరు అడ్వాన్సవచ్చు.

ఒక వేళ ఆఫీసరుగారి తనయుడు ప్రతి క్లాసూ పునాది గట్టి పరుస్తూ చదువు తున్నాడనుకోండి. 'ఏమిటోయ్, కాలేజీ లకి మహా రాజపోషకుడవా ఏమిటి?' అంటూ జోక్ చెయ్యకండి. 'అబ్బాయికి కావలిస్తే నేను హెల్ప్ చేస్తాలెండి' అనండి అమ్మగారితో.

ఆఫీసరుగారి ఆయుదేళ్ల కుట్టి చీమిడి కారుతున్న ముక్కుతో మీ మీద పడి తొక్కుతూందనుకోండి. ఆఫీసరుగారిపిల్ల లకి మీతో గల చనువు చూసి సంతోషిం చండి గాని, ఆ చీమిడి ముక్కు చూసి అసహ్యించుకోకండి. వీలైతే ఆఫీసరుగారు గానీ, అమ్మగారుగానీ ఎదురుగా ఉన్నప్పుడు 'ఏదమ్మా, కుట్టీ! ఇలా రా! ఆఁ అదీ. ఇలా ముక్కు శుభ్రం చేసుకోవాలి. చూడు' అంటూ మీ సొంత రుమాలెట్టి కుట్టి చీమిడిముక్కుని శుభ్రంచేసి, ఆ రుమాలు అతి భద్రంగా మీ పాకెట్లో దాచుకోండి, సార్. (ఒళ్ళు జలదరించినా సరే. తరవాత మీ బట్టలన్నీ డ్రైవాష్‌కి వేసుకోవచ్చు. కాని ఇలాంటి అవకాశాన్నిటి మాత్రం రాదు).


సపోజ్ ఆఫీసరుగారి సతీమణి అల్ట్రా మోడరన్ అప్‌టుడేట్ సొసైటీ లేడీ అనుకోండి. ఆవిణ్ణి డైరెక్టుగా ఎప్పుడూ పొగడమాకండి. ప్రమాదించగలదు. 'మీరు వేసుకున్న డ్రెస్ లాటిదే 'సంగం' సినిమాలో డాన్స్‌సీన్‌లో వైజయంతి మాల వేసుకున్నది, మేడమ్. నిజంగా ఆ డ్రెస్సు కోసమే ఆ పిక్చర్‌ని పది సార్లు చూశాను' అని ఇండైరెక్టుగా ఆవిడ డ్రెస్‌ని ప్రెయిజ్ చెయ్యండి. అంతేగానీ మీరు 'సంగం'లో వైజయంతి లాగా ఉన్నారని డైరెక్టుగా అనకండి. గూబ పగలగల ప్రమాదం ఉంది.

బెస్ట్ మెథడ్— మరొక లేడీని ఆవిడతో పోల్చి విమర్శిస్తే చాలు. అదే మేడమ్‌గారికి అమూల్యమయిన ప్రైజ్. సపోజ్ స్లీవ్‌లెస్ జాకెట్లో ఆవిడ జబ్బలు అరటిబోదెల్లాగా అతి సుకుమారంగా ఉన్నాయని చెప్పాలనుకున్నా రనుకోండి. 'ఆ మిసెస్ రావు చూడండి. ఖర్మ... అబ్బబ్బ, ఆ స్లీవ్‌లెస్ జాకెట్టు, తుమ్మ మొద్దుల్లాంటి చేతులు ... మైగాడ్! ఏదయినా సెలెక్షన్‌కికూడా మంచి తెలివి ఉండాల్లెండి. అలంకరణ అందరి సొత్తు గాదు. ఇలాటి వారందరికి మీ లాంటి చిన్న స్కూలు స్టార్ట్ చెయ్యకూడదూ' అనండి, ఆవిడ వంక అప్రిషియేటివ్‌గా చూస్తూ. అతివకి అతిసే కదండీ శత్రువు!

సపోజ్ ఆఫీసరుగారి సతీమణి కిరసనా యిలు అయిపోయింది, దొరకటంలేదు— అందనుకోండి. పదిరూపాయలుఖర్చయినా పక్క ఊరి కెళ్లి రెండు టిన్నులు తెచ్చి ఇవ్వండి. ఆ వార మీరు ఇంకోసారి ఆఫీసరుగారి కారు తీసుకుని ఫ్రీగా 50 మైళ్లు వెళ్ళి రావచ్చు.

ఒక వేళ మీరు నార్త్‌లో ఉన్నారనుకోండి. నార్త్ వాళ్ళంతా మన సౌత్ ఇండియన్ ఇడ్లీకంటె దోశె చాలా లైక్ చేస్తారు. ఒకవేళ మీ ఆఫీసరుగారు నార్త్ ఇండియన్ అయి ఉంటే ఆయన్ని పిలిచి మసాలాదోశె తినిపించండి. (సప్పు మీ ఆవిడ రుబ్బలేకపోతే మీరు రుబ్బినా తప్పు లేదు). తప్పక ఫ్లీజ్ అయి తీరతాడు.

మన ఊరగాయలంటేకూడా నార్త్ ఇండియన్స్ ప్రాణాలిస్తారు. మీరు ఆవకాయ మాగాయ పెట్టుకునేప్పుడు ఉప్పు, కారం, నూనె తక్కువ పోసి ఒక జాడీడు వేరే పెట్టండి. అవసరం వచ్చి నప్పుడు వాళ్లచేత తినిపిస్తూ ఉండండి, మన 'ఆచార్'ని.



సహజాలంకారం

ఫోటో — కె. రామారావు (తెనాలి)

ఈమధ్య మాకు తెలిసిన బాచిలర్ ఫ్రెండ్ వాళ్ళ [illegible] గులాబి [illegible] అడిగేవాడు. 'అలాగే కట్ చేసినప్పుడు ఇస్తాలే' అంటూ వచ్చాను. రెండు రోజుల్నించి మా అమ్మాయికి చామంతి పూలు తెచ్చి ఇస్తున్నాడు వాళ్ళ తోటలో వంటూ. మూడో నాడు పూలు తెచ్చి 'మీ తోటలో అన్నీ గులాబీలు ఉన్నాయమ్మా. [illegible] ఉండండి. మా తోటలో [illegible], తెల్లగులాబీ తప్ప. [illegible] కూడా పంపమంటారా' అంటూ మాటల గారడీ చేసి గులాబీకొమ్మ కాస్త కట్ చేసి పట్టుకుపోయాడు నేను సమాధానం చెప్పకముందే. గడుసువాళ్లదే రాజ్యం కదండీ!

ఈ సంవత్సరంలో మా వారు అన్నీ పసుపచ్చ చారలు, ఎర్రచారలు, పచ్చ చారలు... ఇలాంటి చారల షర్టులే తొడగ టం మొదలెట్టారు. ఏ హేంగరుకి చూసినా, ఏ గదిలో చూసినా ఈ పులిచారలే కనపడటం చూసి, భయమేసి 'ఏమిటి కథ' అంటూ కదలేశాను మా వారిని. చిరునవ్వు నవ్వి ఊరుకున్నారు. ఈ మధ్య పార్టీలో ఎప్పుడో మా వారి మానేజరు అచ్చు అలాంటి పులిచారల షర్టే వేసుకోగా చూసి, దానికీ, దీనికీ ఏదయినా బాదరాయణ సంబంధమా అంటూ కదిలించబోతే నవ్వుకుంటూ తప్పుకుపోయారు.

మా చెల్లెలికి పూలంటే విపరీతమైన పిచ్చి. మొగ్గలతో సహా తుంచి, తల బరువుతో వంగిపోయేట్టుగా దండ పెట్టుకునేది. ఈమధ్య ఉన్నట్టుండి పూలదండ ఇచ్చినా పెట్టుకోవటం మానేసి ఒక్కటంటే ఒక్క పువ్వు చెవి మీదుగా పెట్టుకుంటూంటే, ఏమిటే కారణం— అని ఆరా తియ్యగా, 'మా టీచరుకి తట్టెడు పూలు పెట్టుకునే వాళ్ళంటే చిరాకుట. ఆవిడ రోజూ ఒక్క గులాబీ మాత్రమే పెట్టుకొస్తుంది' అంది. అయితే 'ఈ సారి లెక్కల్లో నీదే ఫస్టు మార్కా ఏమిటే' అంటే కోపంతో మూతి బిగించుకుంది.

చదువరులారా! అదీ కథ. ఈ కథని సాధన చేసి మీరుకూడా మీ లక్ ట్రై చెయ్యండి, సార్. మీ ఆఫీసరుగారు హిప్పీ ఆరాధకులయితే మీరుకూడా ఆ స్టైల్ నేర్చుకోండి వెంటనే. (పేలు పట్టేట్టు ఏమి టా తల అని మీ ఆవిడ గొణిగినా సరే!) లేకపోతే కవికుమారుల్లాగా గిరజాల జుట్టు పెంచినా పెంచవచ్చు. (చిన్న సైజు దువ్వెన, అద్దం ఆ గిరజాల్లో దాచుకు తీసుకెళ్లవచ్చు మీ వెంట.) ★